ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:18.11.2024 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 19వ G20 స దస్సు కొద్దిసేపటి క్రితం బ్రెజిల్‌లోని రియో డి జనీరోలోని మ్యూజియం ఆఫ్ మోడ్రన్ ఆర్‌ట్ లో ప్రారంభమైంది. ప్రధానమంత్రి నేరంద్ర మోదీ వివిధ ప్రపంచ సమస్యలపై భారత్ వైఖరిని వివరిస్తారు.

2. జార్ఖండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రంతో ముగిసింది.

3. ASEAN డిఫెన్స్ మినిస్టర్స్ మీటింగ్ ADMM-Plus లో పాల్గొనేందుకు రక్షణ మంత్రి , రాజ్‌నాథ్ సింగ్ ఈనెల 20 నుండి 22 వరకు లావోస్ లోని వియంటియాన్‌లో పర్యటిస్తారు.

4. ఢిల్లీ-ఎన్‌సిఆర్ లో గాలి నాణ్యత క్షీణిస్తున్నందున GRAP 4 పరిమితులను అమలు చేయడానికి వెంటనే బృందాలను ఏర్పాటు చేయాలని ఢిల్లీ- NCR రాష్ట్రాలను సుప్రీంకోర్టు కోరింది.

**G20 SUMMIT**

19వ G20 స దస్సు కొద్దిసేపటి క్రితం బ్రెజిల్‌లోని రియో డి జనీరోలోని మ్యూజియం ఆఫ్ మోడ్రన్ ఆర్‌ట్‌లో ప్రారంభమైంది. సభ్యదేశాల అధిపతులు , అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు వివిధ సమావేశాల్లో పాల్గొని, ఈ ఏడాది డిక్లరేషన్‌లోని ప్రాధాన్యతా రంగాలపై చర్చిస్తారు. సదస్సులో పాల్గొనేందుకు పలువురు ప్రపంచ నేతలు వేదిక వద్దకు చేరుకోవడం ప్రారంభించారు. "న్యాయమైన, స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడం" అనేది ఈ సంవత్సరం G20

సదస్సు ఇతివృత్తంగా ఉంది. ఈ కార్యక్రమంలో ప్రధా నమంత్రి నేరంద్ర మోదీ వివిధ ప్రపంచ సమస్యలపై భారతదేశం వైఖరిని వివరిస్తారు . మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమో దీ నైజీరియా పర్యటన ముగించుకుని ఈరోజు ఉదయం రియో డి జెనీరో చేరుకున్నారు. మూడవ ది, చివరి దశలో మో దీ రేపటి నుంచి ఈనెల 21 వరకు గయానాలో అధికారిక పర్యటన చేపడతారు.

NSD

**EVE. JHARKHAND-CAMPAIGNING**

జార్ఖండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. జార్ఖండ్‌లోని 38 అసెంబ్లీ స్థానాలకు రెండో దశ , మహారాష్ట్రలోని మొత్తం 288 స్థానాలకు బుధవారం ఒకే దశ పోలింగ్ జరు గుతుంది. ఎన్నికల ప్రచారం చివరి రోజై న ఈరోజు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీల అగ్రనేతలు చివరి ప్రయత్నాలు చేశారు. జార్ఖండ్ శాసనసభ ఎన్నికల రెండవ దశ ప్రచారం ఈ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈ దశలో 38 నియోజకవర్గాల్లో ఈనెల 20న పోలింగ్ జరగనుంది. NDA, ఇండి కూటమికి చెందిన నాయకులు తమ అభ్యర్థుల కు మద్దతుగా చేసిన ప్రచారంలో భాగంగా 150 కి పైగా ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్నారు. ప్రచారంలో రెండు కూటములు అనేక వాగ్దానాలు, పరస్పర ఆరోపణలు చేశాయి. బంగ్లాదేశ్ చొరబాట్లు , హేమంత్ సోరెన్ ప్రభుత్వంలో అవినీతి , నిరుద్యోగం, నెలవారీ నగదు బదిలీ పథకం వంటి అంశాలపై ఎన్‌డిఎ నేతలు ప్రస్తావించగా..., ఇండి కూటమి - మహిళలకు నగదు హామీ , యువతకు ఉపాధి , కేంద్రం జార్ఖండ్‌పై వివక్ష చూపుతున్నదని , తగినన్ని నిధుల కేటాయింపులు చేయడం లేదని ఆరోపించింది. ఎన్డీయే ప్రచారానికి బీజేపీ సీనియర్ నేత , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వహించారు. అమిత్ షా , యోగి ఆదిత్యనాథ్, శివరాజ్ సింగ్ చౌహాన్, హిమంత బిస్వా శర్మ, చిరాగ్ పాశ్వాన్, మిథున్ చక్రవర్తి, తదితరులు ఎన్డీయేకు స్టార్ క్యాంపెయినర్లు గా వ్యవహరించారు. మరోవైపు , సీనియర్ JMM నాయకుడు, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ , సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ , మలికార్జున్ ఖర్గే , RJD నాయకుడు తేజస్వీ యాదవ్ ఇండి కూటమి కి నాయకత్వం

వహించారు.

NSD

**CEO-JHARKHAND**

అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్ల వివరాలను ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించాలని జార్ఖండ్ ఎన్నికల ప్రధానాధికారి కె. రవి కుమార్ ఆదేశించారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈరోజు సమావేశమయ్యారు. ఏజెంట్లు ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు , కాలిక్యులేటర్, డిజిటల్ వాచ్ వంటి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లరాదని తెలిపారు. కౌంటింగ్ హాల్‌లోకి కౌంటింగ్ ఏజెంట్ తన వెంట ఒక పెన్ను , ఒక నోట్‌ప్యాడ్ మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతిస్తున్నట్లు చెప్పారు.

NSD

**MAHA- CAMPAIGNING**

కాగా, మహారాష్ట్రలో నవీ ముంబైలోని బేలాపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రసంగిస్తూ ... మహాయుతి వల్లనే రాష్ట్రంలో శ్రేయస్సు , సత్వర పాలన , సంక్షేమం, సర్వతోముఖాభివృద్ధి జరుగుతోందని అన్నారు. సబర్బన్‌లోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ ... రాష్ట్రంలోని పాలక మహాయుతి ప్రభుత్వం వల్ల - ఇతర రాష్ట్రాలకు ఏడు లక్షల కోట్లకు పైగా ప్రాజెక్టులు తరలి వెళ్లాయని ఆరోపించారు . పూణె , అహల్యానగర్‌లలో ఎన్‌సిపి (ఎస్‌పి) నాయకుడు శరద్ పవార్ తన పార్టీ అభ్యర్థుల కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

NSD

**RAJNATH - LAOS**

ASEAN డిఫెన్స్ మినిస్టర్స్ మీటింగ్ ADMM-Plus లో పాల్గొనేందుకు రక్షణ మంత్రి , రాజ్‌నాథ్ సింగ్ ఈనెల 20 నుండి 22 వరకు లావోస్ లోని వియంటియాన్‌లో పర్యటి స్తారు. ఈ సమావేశంలో ప్రాంతీయ , అంతర్జాతీయ భద్రతా అంశాలపై ప్రసం గిస్తారు. అమెరికా , చైనా,

ఆస్ట్రేలియా, జపాన్, లావోస్, మలేషియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా దేశాల రక్షణ మంత్రులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. ఈ దేశాలతో ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని మరింత పెంపొందించుకునే లక్ష్యంతో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ADMM-Plus అనేది ASEAN సభ్య దేశాలైన బ్రూనై , కంబోడియా, ఇండోనేషియా, లావోస్, మలేషియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, వియత్నాం , దాని ఎనిమిది భాగస్వామ్య పక్షాలైన భారత్ , అమెరికా, చైనా, రష్యా, జపాన్, దక్షిణ కొరియా , ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ భద్రత, రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడానికి ఒక వేదిక.

NSD

**AYUSHMAN CARD:**

కొత్తగా ప్రారంభించిన ఆయుష్మాన్ వయో వందన కార్డుకు , 70 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు గల 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లను నమోదు చేసుకోవడంతో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లైంది. ఈ కార్డ్ ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద ఉచిత ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను పొందేందుకు వృద్ధులకు ఉపయోగపడుతుంది. అక్టోబరు 29న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన మూడు వారాల్లోనే ఈ మైలురాయిని సాధించినట్లు ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆయుష్మాన్ వయో వందన కార్డు కింద దాదాపు 4 లక్షల మంది మహిళలు నమోదు చేసుకున్నారు.

NSD

**SC-DELHI POLLUTION**

ఢిల్లీ-ఎన్‌సిఆర్ లో గాలి నాణ్యత క్షీణిస్తున్నందున GRAP 4 పరిమితులను అమలు చేయడానికి వెంటనే బృందాలను ఏర్పాటు చేయాలని ఢిల్లీ- NCR రాష్ట్రాలను సుప్రీంకోర్టు కోరింది. AQI 450 కంటే తక్కువ ఉన్నా కూడా ఆంక్షలు అమలులో ఉంటాయని కోర్టు పేర్కొంది. 12వ తరగతి వరకు విద్యార్థులు నేరుగా తరగతులు హాజరవకుండా తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ , చుట్టుపక్కల రాష్ట్రాల ప్రభుత్వాలను కోర్టు కోరింది. బాణసంచా

నిషేధాన్ని అమలు చేయనందుకు ఢిల్లీ ప్రభుత్వా న్ని, నిషేధాన్ని అమలు చేయడానికి తీసుకున్న చర్యలను పోలీసు కమిషనర్ నుండి అఫిడవిట్‌ను కోరింది. వచ్చే ఏడాది కాలుష్యాన్ని తగ్గించేందుకు తాము ప్రతిపాదిస్తున్న చర్యలను చేయాలని అమలు చేయాలని ఢిల్లీ ప్రభుత్వంతో పాటు ఢిల్లీ పోలీసులను కోరింది. ప్రజలందరూ కాలుష్య రహిత వాతావరణంలో జీవించేలా చూడడం అన్ని రాష్ట్రాల రాజ్యాంగ విధి అని న్యాయమూర్తులు అభయ్ ఎస్ ఓకా, అగస్టిన్ జార్జ్ మసీహ్ లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

NSD

**KISHAN REDDY:**

తెలంగాణలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర రాష్ట్రాల్లో ప్రజల మద్దతు కోసం ప్రచారం చేయడం ఎంతవరకు సబబు అని కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు హైదరాబాద్ నగర శివార్లలోని బొంగులూరు కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బీజేపీ వర్క్‌షాప్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ పాలనపై వాస్తవాలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.

**PN**

## G20 SUMMIT

The 19th G20 Summit began at the Museum of Modern Art in the Brazilian city of Rio de Janeiro a short while ago. The heads of member states and representatives of international organizations will participate in various sessions and deliberate on the priority areas of this year’s declaration. Several world leaders have started arriving at the venue to take part in the Summit.

The theme of G20 summit this year is “Building a just and sustainable world”.

During the event, Prime Minister Modi will present India’s positions on various global issues.

Now we go over live to our correspondent Sakshi who is covering the G20 Summit in the Rio.

**Question**: Sakshi, how does India plan to contribute to the G20